సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 18, జనవరి 2026

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

-పోలీస్ కమిషనర్ సునీల్ దత్.




6 లో..

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

2 లో..

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ కొనసాగినట్లు తెలిపారు.



# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం 9వ డివిజన్ లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

2 లో..



# ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



2 లో..



ఖమ్మం, సూర్య బ్యూరో
ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం రాత్రి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్ ఆవిష్కరణ, నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## పొద్దున్న చంపారన్నారు..... సాయంత్రం చనిపోయిందన్నారు!

- అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి
- మృతిపై అనుమానాలు
- కుటుంబ సభ్యులను బెదిరించారా?
- విచారణలో తేలనున్న నిజాలు.



# ఆసుపత్రి చరిత్రలోనే మొట్టమొదటి సిజేరియన్

- బుర్గంపాడు సి హెచ్ సి లో మొట్టమొదటి ఆపరేషన్ చేసిన వైద్యులు
- జిల్లా నలుమూలల ప్రసూతి సేవలు అందిస్తున్న జిల్లా టీవీవీపీ అధికారులు
- హర్షం వ్యక్తం చేసిన ఎం ఎల్ ఏ పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డీసీ హెచ్ ఎస్ డా.రవి బాబు



2 లో..

# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...

ఖమ్మం, సూర్య బ్యూరో పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులు ఉండగా, వాటిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ)కు 11 వార్డులు, షెడ్యూల్డ్ కాస్ట్స్ (ఎస్సీ)కు 12 వార్డులు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ)కు 7 వార్డులు, సాధారణ మహిళలకు 30 వార్డులు, అన్‌రిజర్వ్ కేటగిరీలో 14 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

**– ఎస్టీ కేటగిరీ**

ఎస్టీకి కేటాయించిన 11 వార్డుల నెంబర్లు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32గా ఖరారయ్యాయి. ఇందులో ఎస్టీ మహిళలకు 34, 52, 31, 23, 9 వార్డులు, ఎస్టీ జనరల్‌కు 20, 33, 19, 3, 48, 32 వార్డులు కేటాయించారు.

**– ఎస్సీ కేటగిరీ**

ఎస్సీకి మొత్తం 12 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28గా నిర్ణయించారు. వీటిలో ఎస్సీ మహిళలకు 18, 13, 27, 15, 12, 35 వార్డులు, ఎస్సీ జనరల్‌కు 47, 24, 26, 17, 43, 28 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

**– బీసీ కేటగిరీ**

బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కేటగిరీలో 7 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 46, 59, 21, 60, 30, 55, 53గా ఖరారయ్యాయి. ఇందులో బీసీ మహిళలకు 46, 60, 21 వార్డులు, బీసీ జనరల్‌కు 59, 30, 55, 53 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

**– సాధారణ మహిళల కేటగిరీ**

సాధారణ మహిళలకు మొత్తం 16 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 10,5,11,54,36,7,22,4,56,8,41,37,57,2,1 ,16 గా నిర్ణయించారు.

**– అన్‌రిజర్వ్ కేటగిరీ**

అన్‌రిజర్వ్ కేటగిరీలో మొత్తం 14 వార్డులు ఉండగా, వార్డు నెంబర్లు 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 5, 58గా ఖరారైనట్లు పేర్కొన్నారు.

# ఆసుపత్రి చరిత్రలోనే మొట్టమొదటి సిజేరియన్

బుర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్ )– ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు.బూర్గంపాడు మండలం సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవశీ కోసం చేరారు . పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి శనివారం సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకలకి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లను సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతిని ఆరునెలల క్రితం స్థానిక ఎంఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.. ముక్కంటేశ్వరావుమెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాతానని అన్నారు .గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని,ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని తెలిపారు .

**– వైద్యసేవలు మరింత విస్తృతం చేస్తాశీ –డీసీ ఎచ్ ఎస్ రవి బాబు**

ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ,ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు.ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్, పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ,పద్మ,జ్యోతి, నర్సింహ , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డిసిహెచ్ ఎస్ డా రవి బాబు సిబ్బందిని అభినందించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు....









ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన లో డిప్యూటీ సీఎం, మంత్రులు, ఇతర వివిఐపి, వీఐపీలు పాల్గొంటారని తెలిపారు.ఈ తనిఖీలో మంత్రి వెంట ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## పొద్దున్న చంపారన్నారు..... సాయంత్రం చనిపోయిందన్నారు!

చర్ల,సూర్య (మేజర్ న్యూస్)–తమ కుమార్తె అనుమానాస్పదంగా చనిపోయిందని పొద్దున్నే పోలిస్ స్టేషన్ ను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు సాయంత్రం అబ్బే ఏమీలేదు విపరీతంగా మద్యం తాగి చనిపోయిందని తెలపటం ఆశ్చర్యం కలిగించడంతో పాటు పలు అనుమానాలకు దారితీస్తోంది. వివరాల్లోకి వెళ్తే చర్ల మండల కేంద్రం లోని సాయినగర్ లో వివాహిత అనుమానాస్పద స్దితిలో మృతిచెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకొంది. కూలీ పనులు చేసుకొని జీవించే సోడి భీమయ్య – నాగమణి దంపతులు గత కొద్దికాలంగా సాయినగర్ లోని డంపింగ్ యార్డు సమీపంలో నివస్తున్నారు. వీరిరువురికి మద్యం సేవించే అలవాటు ఉంది. సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా వీరు తమ నివాసం సమీపంలోని మరికొందరితో కలసి రాకేష్ అనే వ్యక్తి ఇంటిలో మద్యం సేవించారు. శనివారం తెల్లవారుజామున అపస్మారక స్దితిలో వంటిమీద దుస్తులు కూడా సరిగ్గా లేని స్థితిలో ఇంటికి చేరుకున్న నాగమణి కి తల్లి చుక్కమ్మ మంచి నీరు త్రాగించిందని ఆ వెంటనే ఆమె మృతిచెందిందని తల్లి చుక్కమ్మ తెలిపింది. అయితే తమ కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. అతిగా మద్యం సేవించిన కారణంగానే మృతిచెందిందని కొందరు బావిస్తుండగా మృతురాలి కుమారుడు నాగ చైతన్య మాత్రం ఆ ప్రాంతంలోనే నివసిస్తున్న వెంకటేశ్వరరావు(వెంకన్న), శ్రీకాంత్ అనే వ్యక్తులు తన తల్లితో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా గొంతు నులిమి దాడి చేసారని ఆరోపించాడు. వీరిద్దరూ తనకు కూడా కూల్ డ్రింక్ లో మద్యం కలిపి తాగించారని వెల్లడించారు. విషయం తెలుసుకున్న సిఐ రాజువర్మ సిబ్బందితో ఘటనా ప్రాంతానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. నాగమణితో కలసి అతిగా మద్యం సేవించి అపస్మారక స్దితిలో ఉన్న రాకేష్ ను చర్ల సి హెచ్ సికి తరలించగా డాక్టర్ సాయివర్ధన్ ప్రదమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతిపై అనుమానం ఉన్నదని, ఈ విషయమై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని మృతురాలి తల్లి చుక్కమ్మ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మృతిపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.అబశ్రీశ్రీ కొందరు వ్యక్తులు మాత్రం కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురిచేసి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. పొద్దున్నే తమ కుమార్తె మృతిపై అనుమానాలున్నాయని తెలిపిన కుటుంబ సభ్యులు సాయంత్రానికి వేరే విధంగా చెబుతుండడం వెనుక ఏమి జరిగిందో ఎవరు బెదిరింపులకు గురి చేసారో.....వారి అత్యుత్సాహం ఏమిటో ఎందుకు కేసును పక్కదారి పట్టించడానికి ఎందుకు చూస్తున్నారోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. నాగమణిని మద్యం మత్తులో దాడి చేయడం వల్ల మృతిచెందిందా లేక అతిగా మద్యం సేవించడం వల్లనే మృతి చెందిందా అనే విషయమై సమగ్ర విచారణ జరపి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఆ ప్రాంతంలో విచ్చలవిడిగా నడుస్తున్న గుడుంబా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

# నిబంధనలకు వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

-వాహన దారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలి..
-యువత జీవితం అమూల్యమైంది
-ప్రతి ఒక్కరూ బాధ్యతయుతశీగా వాహనాలు నడపాలి
-భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ పి. తిరుపతిరావు.

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):--రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కుటుంబాల భద్రతకు మూలమని, యువత జీవితశీ అమూల్యమైందని ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిలిస్తుందని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ పి. తిరుపతిరావు స్పష్టం చేశారు.. భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ పి.తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరిల్ ఎవైల్ క్యాంపెయిన్ 2026 కార్యక్రమాన్ని బీఈడీ కాలేజీలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులో ఉన్న




బీడీ కాలేజీలో రోడ్డు భద్రతా నిబంధనలపై కాలేజీ విద్యార్థులకు ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు. శనివారం బిఈడి కాలేజీ లో రోడ్డు భద్రతా నిబంధనలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు..ప్రతి కుటుంబంలో సంతోషం ఆనందం కొనసాగాలంటే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.. యువత తమ కుటుంబాలకు మాత్రమే కాదు దేశ భవిష్యత్తుకు రక్షణగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.యువత రోడ్డు ప్రమాదాలకు కారకులు కాకుండా రోడ్డు భద్రతకు రక్షకులుగా మారాలని పిలుపునిచ్చారు.రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు.. అతివేగం సెల్ వినియోగం నిర్లక్ష్యం ప్రాణాంతకమని, రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా పాటిస్తేనే తమ కుటుంబాలు, సమాజశీ సురక్షితశీ గా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు..వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ కంటిచూపుపై అశ్రద్ధ శుభవద్దని దగ్గర సూపు దూరం సూపు లోపాలు ఉంటే వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.. సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాన్ని నడపడం నేరమని హెచ్చరించారు..రోడ్డు ప్రమాదాలు ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిబంధనకు విరుద్ధంగా వాహనాలు నడిపితే శిక్ష తప్పదని హెచ్చరించారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపి క్షేమశీ గా వారి గమ్యస్థానాలకు చేరాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రూల్స్ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర ఎంపీడీవో సంకీర్త్



మణుగూరు ఆర్ సి/పినపాక ; గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీడీవో సంకీర్త్ స్పష్టం చేశారు. దేశంలో ప్రజల అభ్యున్నతి కోసం ఖర్చు చేసే ప్రభుత్వ నిధులకు ఒకవైపు గవర్నర్ సంతకం చేస్తే, మరోవైపు గ్రామస్థాయిలో సర్పంచ్ సంతకం ఉంటుందని ఆయన అన్నారు.అభివృద్ధి అమలులో సర్పంచుల బాధ్యతలు విస్తృతంగా ఉంటాయని, వారి చొరవతోనే గ్రామాలు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.శనివారం పినపాక రైతు వేదికలో మండలంలోని సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో సంకీర్త్తో పాటు ఎంపీఓ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పంచాయతీ పాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సర్పంచులు ముందుండాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచులు సమన్వయంతో పనిచేయాలన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, పచ్చదనం వంటి అంశాల్లో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీడీవో తెలిపారు.గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, వాటిని కార్యాచరణలో పెట్టాలని సూచించారు.నిధుల వినియోగంలో నియమ నిబంధనలు పాటిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలన ఉంటేనే గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో సర్పంచులు అధికారులతో సమన్వయం



చేసుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు తమ గ్రామాల్లోఎదురవుతున్న సమస్యలను వివరించారు. వాటిపై ఎంపీడీవో, ఎంపీఓలు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి, ఎంఈఓ నాగయ్య, 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# విజేతగా ఏడూళ్ల బయ్యారం

– క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఆర్ సి/ పినపాక సూర్య, (మేజర్ న్యూస్)–** గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మండలంలోని ఐలాపురం వద్ద గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ పోటీలు శనివారం కోలాహలంగా ముగిశాయి. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ టోర్నమెంట్లో మండలంతో పాటు పరిసర ప్రాంతాల జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, గ్రామీణ స్థాయిలో క్రీడా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఫైనల్ మ్యాచ్లో కరకగూడెం, ఈ బయ్యారం జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో ఈ బయ్యారం జట్టు ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించి



విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్లో రాణించి ఈ బయ్యారం విజేతగా నిలిచింది. కరకగూడెం జట్టు కూడా చివరి వరకు పోరాడి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గెలుపొందిన ఈ బయ్యారం జట్టు క్రీడాకారులకు ఆయన చేతుల మీదుగా ట్రోఫీతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు రావడం అభినందనీయమని, క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించి యువతకు అవకాశాలు కల్పించాలని సూచించారు.పోటీలు విజయవంతంగా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడాపై ఆసక్తిని మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఆర్సీ ఫిట్మెంట్ వెంటనే ప్రకటించాలి : టీపీటీఎఫ్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పీఆర్సీ ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రఅబశ్రీశ్రీభుత్వాన్ని డిమాండ్ చేశారు. శఅబశ్రీశ్రీనివారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె కాలానికి జీతాన్ని చెల్లించి, వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,గిరిజన సంక్షేమ శాఖలోని సీఆర్టీలఅబశ్రీశ్రీకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను వెంటఅబశ్రీశ్రీనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు డి.జగన్, టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, బి.వాల్య నాయక్, బి.కస్నా నాయక్, మోకాల శ్రీనివాసరావు, డి.వీరన్న, ఎం.రాంబాబు, టి.రామారావు, కె.రమేష్, బి.శ్రీవాణి, జె.బిచ్చు, బి.వీరన్న, జానయ్య పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన మారగాని



అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరగాని శ్రీనివాసరావు, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ తో కలిసి నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ విశ్వసనీయతను సంపాదించుకుందని, ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు, సమాజాభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు భూక్య కుమారి, పంచాయతీ కార్యదర్శి పఠన్ యూనిస్ ఖాన్,మాజీ ఎంపీటీసీ ఆయిలూరి కృష్ణారెడ్డి, బీసీ సంఘం జిల్లా నాయకుడు ఇటికల హరిబాబు, ఇటికల సత్యం, యాదల వెంకటేశ్వర్లు, సూర్య మండల రిపోర్టర్ చందు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రత..అందరి బాధ్యత

- రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించాలి
- సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు ఆర్ సి/పినపాక సూర్య, (మేజర్ న్యూస్)–;రోడ్డు భద్రతా నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని..సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే భద్రతా నియమాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఓవర్ లోడు, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కోసం వ్యాస, డ్రాయింగ్ పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి,నివారణ చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, స్థానిక యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ పొత్తుతో కాంగ్రెస్ గడ్డు కాలమేనా

**- అశ్వారావుపేటలో రాజకీయ వేడి**
**- మహా కూటమి గుసగుసలతో అధికార పార్టీకి ముచ్చెమటలు!**
**- వార్డు రిజర్వేషన్లు పూర్తికావడంతో వేగం పెంచిన పార్టీలు**
**- కాంగ్రెస్‌పై పెరుగుతున్న అసంతృప్తి, మహా కూటమిపై అంచనాలు**

అశ్వారావుపేట, ఆర్ సి సూర్య, (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఎవరి లెక్కలు వారు వేసుకుంటూ ఎన్నికల వ్యూహాలను రచిస్తున్నారు.గత పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ డబ్బు, పరపతి, అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు దక్కకపోవడం పార్టీ శ్రేణుల్లోనే కాక ప్రజల్లోనూ అసంతృప్తికి దారి తీసిందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**- మహా కూటమి వైపు అడుగులు..?**

ఈ పరిణామాల మధ్య ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీ -- టీడీపీ -- జనసేన కూటమితో కలిసి అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలోకి దిగుతుందన్న వార్తలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ మహా కూటమి ఫార్ములా వర్కవుట్ అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఆశలు ఆవిరయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

- బీజేపీ వైపు పట్టణ యువత, మహిళలు

పట్టణ యువత, మహిళలు గణనీయంగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని స్థానిక రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.అయోధ్య రామమందిర నిర్మాణం అంశం హిందూ మహిళల్లో బీజేపీకి అనుకూలంగా మారిందని గత పార్లమెంట్ ఎన్నికల్లో అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ బూత్‌ల ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయి.అనేక బూత్‌లలో బీజేపీ రెండో స్థానంలో నిలవగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది.

**- టీడీపీ సంప్రదాయ ఓటు బ్యాంక్**

**- జనసేన ప్రభావం**

ఒకవైపు సంప్రదాయ ఓటు బ్యాంకు కలిగిన టీడీపీ, మరోవైపు పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు పట్టణంలో గెలుపు--ఓటములను ప్రభావితం చేసే మున్నూరు కాపు సామాజిక వర్గంలో బలమైన ప్రాభవం కలిగిన జనసేన, బీజేపీతో కూటమిగా ఉన్న నేపథ్యంలో ఈ కూటమికి బీఆర్ఎస్ కూడా తోడు అవుతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది.ఈ వార్తలు నిజమైతే అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో మేజారిటీ స్థానాలు మహా కూటమి ఖాతాలో పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

**- చైర్మన్ రేసులో కాసాని పద్మ..?**

చైర్మన్ పదవికి జనరల్ మహిళ రిజర్వేషన్ ఖరారు కావడంతో, ప్రముఖ బీఆర్ఎస్ నేత కాసాని చంద్రమోహన్ సతీమణి కాసాని పద్మను మహా కూటమి తరపున చైర్మన్ అభ్యర్థిగా బరిలో దింపే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

**కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ..?**

మొత్తంగా చూస్తే మహా కూటమి ఏర్పాటు సఫలమైతే అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో పొత్తుల స్పష్టతతో పాటు అభ్యర్థుల ఖరారుతో అశ్వారావుపేట రాజకీయ సమరం మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# మున్సిపాలిటీ రిజర్వేషన్ లు ఖరారు కావడంతో పార్టీ టికెట్ల వేటలో ఆశవాహులు

**- కొందరిని నిరుత్సాహపరిచిన రిజర్వేషన్లు**
**- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ టికెట్లకు మంచి గిరాకీ**

**ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)** -ఎప్పుడెప్పుడా అని ఆశవాహులు ఎదురుచూస్తున్న మున్సిపాలిటీ రిజర్వేషన్లు శనివారం నాడు ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ఆశావాహుల్లో ఆశలు చిగురించి పార్టీ టికెట్ల వేటలో పడ్డారు. కొందరు ఆశవాహులు తాము ఊహించిన విధంగానే వార్డ్ రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో పార్టీ టికెట్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. రిజర్వేషన్ అనుకూలంగా లేని ఆశవాహులు మాత్రం ఇతరులు గెలుపు కోసం కృషి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ టికెట్లను ఆశిస్తుండగా, ఆయా పార్టీల అధిష్టాన వర్గం మాత్రం ప్రజాక్షేత్రంలో పనిచేసి ఆర్థికంగా స్థిరపడిన వారికే టికెట్ ఇవ్వాలని అనుకున్నట్లు తెలిసింది. వార్డు సమస్యల పట్ల మంచి అవగాహన కలిగి,ప్రజల్లో మంచి పేరున్న ఆశావాహులు కొందరు ఆర్థిక బలం లేకపోవడంతో నిరుత్సాహానికి గురి అవుతున్నారు. ఇల్లందు శాసనసభ్యులు ఇటీవల



తన క్యాంపు కార్యాలయంలో 24 వార్డులకు చెందిన ఆశావాహులను పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు తెలుసు. అయితే ప్రతి వార్డు నుండి నలుగురైదుగురు ఆశవాకులు తమ వెంట కొంతమందిని క్యాంప్ ఆఫీస్ కు తీసుకొచ్చి ఎమ్మెల్యే ఎదుట బలాన్ని చూపెట్టుకున్నారు. మొదటినుండి కాంగ్రెస్ కార్యకర్తలపై మంచి అవగాహన ఉన్న ఎమ్మెల్యేకు ఎవరెవరికి పార్టీ టికెట్లు ఇవ్వాలో అందరికన్నా ఎక్కువ ఆయనకే తెలుసునని కార్యకర్తలు అనుకుంటున్నారు. మున్సిపాలిటీ కాల పరిమితి ముగిసిపోయి ఏడాది కాలం గడిచింది. అప్పటినుండి అనేకమంది ఆశావాహులు ఆయా వార్డుల్లో పార్టీ టికెట్ కోసం ఎమ్మెల్యే వెంట ఉంటూ ఆయన కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్నారు.

- బిఆర్ఎస్ లో ఆశావాహులు

ఇకపోతే బిఆర్ఎస్ విషయానికొస్తే గత కౌన్సిల్లో తొలుత చైర్మన్ తో కలిపి 20 మంది ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందులో 9 మంది పార్టీ మారారు. మిగతా 11 మంది సిట్టింగ్ కౌన్సిలర్లకు అవకాశం తో పాటు 13 స్థానాల్లో కొత్త వ్యక్తులను నిలబెట్టాలని అధిష్టాన వర్గం కసరస్తు చేస్తున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో గెలుపొంది కౌన్సిల్ లోకి వచ్చిన వారిలో బి ఆర్ ఎస్ పార్ట కౌన్సిలర్లు 20 మంది ఉండగా సిపిఐ ఎంఎల్, సిపిఐ, ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కలుపుకొని మొత్తం 24 మంది కౌన్సిల్లో ఉండేవారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గతంలో ఇల్లందు పట్టణంలో చేసిన అభివృద్ధి ని అస్త్రంగా తీసుకొని ప్రచారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇకపోతే కాంగ్రెస్, సిపిఐ పార్టీలకు పొత్తు కుదరవచ్చునున్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. సిపిఎం, సిపిఐ ఎంఎల్, తెలుగుదేశం, బిజెపి పార్టీ లతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఈసారి ఎక్కువ సంఖ్యలో రంగంలోకి దిగనున్నట్లు పరిశీలకు భావిస్తున్నారు.

# మేడారం జాతరకు మార్కోడు గుట్ట రోడ్డు మరమ్మతులు



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- మేడారం జాతరను పురస్కరించుకొని మార్కోడు గుట్ట ఆలపల్లి, గుండాల గ్రామాలకు చెందిన ప్రజలు స్పందించారు. భక్తులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎక్స్ ఎంపీపీ పడిగ సమ్మయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప్ప సర్పంచులుగ్రామస్తులు కలిసి రేగళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రహదారి మరమ్మతులు చేపట్టారు.మేడారం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండటంతో రహదారి దుస్థితి పెద్ద సమస్యగా మారిందని గ్రామస్తులు తెలిపారు. గుంతలమయంగా మారిన రహదారి కారణంగా వాహనాలు నిలిచిపోవడం, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ప్రజలే ముందుకొచ్చి శ్రమదానం ద్వారా తాత్కాలిక పరిష్కారం చూపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు, రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టితో గుంతలు పూడ్చడం, రాళ్లు వేసి రహదారిని సరిచేయడం వంటి పనులు చేశారు. ఎక్స్ ఎంపీపీ పడిగ సమ్మయ్య మాట్లాడుతూ, మేడారం జాతర భక్తుల సౌకర్యం దృష్ట్యా కనీస ప్రయాణ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు.రేగళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామస్తుల ఐక్యతను అభినందిస్తూ, ఇది తాత్కాలిక ప్రయత్నమేనని స్పష్టం చేశారు. శాశ్వతంగా రహదారి అభివృద్ధి జరగాలంటే సంబంధిత శాఖలు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మేడారం జాతరను సజావుగా నిర్వహించాలంటే మార్కోడు గుట్ట రహదారి సమస్యకు తక్షణ పరిష్కారం అవసరమని గ్రామస్తులు స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో రేగళ్ల సర్పంచ్, మర్కోడు సర్పంచ్ ఉపసర్పంచ్అల్లపల్లి,గుండాల ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )-అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సూర్య దినపత్రిక క్యాలెండర్ను అశ్వరావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ సూర్య దినపత్రిక 19 సంవత్సరాల నుంచి ప్రజాదరణ పొందింది. నిజాన్ని నిర్భయంగా చూపిస్తూ పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా రెండు రాష్ట్రాలలో పోటీపడుతున్న సూర్య దినపత్రిక పై తనకు ఎనలేని గౌరవం ఉందని ప్రజాదరణ కలిగిన పత్రిక ప్రజల పక్షాన నిలబడే పత్రిక సూర్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోతుల నియంత్రణకు పంచాయతీ పాలకవర్గం వినూత్న ఆలోచన

**-పాలకవర్గాన్ని అభినందిస్తున్న గ్రామస్తులు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసులకు చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. ఇల్లు దుకాణాల్లో తినుబండారాలు వస్తువులను ఎత్తుకెళుతున్నాయి. కూరగాయలు, పంట చెట్లను ధ్వంసం చేస్తున్నాయి, కోతుల బెడద నియంత్రించాలని గత పంచాయతీ పాలకవర్గాలకు గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకున్న పెరచేవున పెట్టి ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోలేదు, కానీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి ప్రజా సమస్యలపై దృష్టి పెడుతూ, కోతుల నియంత్రణ ఎలా చేయాలని కార్యచరణ రూపొందించుకున్నారు. అందులో భాగంగా హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు సహాయ సహకారాలతో కోతుల బెడదకు నియంత్రణ చేపట్టారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి కి శనివారం ఎలుకబంటి వేషాలకు సంబంధించిన సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎలుకబంటి వేషం ధరించి గ్రామంలో తిరగడంతో కోతులు పారిపోతున్నాయి. ఈ ఉపాయంతో కోతుల బెడద కొంతవరకు తగ్గుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కోతుల నియంత్రణకు చర్యలు చేపట్టిన, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ పాలకవర్గాని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ మారగాని అశోక్, కార్యదర్శి పఠన్ యూనిస్ ఖాన్, వార్డు సభ్యులు భూక్య కుమారి, మాజీ ఎంపిటిసి ఆయిలూరి కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు వడ్డే సత్యం, అంజి, గోపాలరావు, యాదాల వెంకటేశ్వర్లు, ఎమ్మెస్సార్ యూత్ శ్యామ్, చెన్నారావు, రామారావు, శివకృష్ణ, హరిబాబు, కొండలు ఆర్యవైశ్య నాయకులు దారా ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ లో పాల్గొనాలంటే ఆన్లైన్ నమోదు తప్పనిసరి

**-.పివి రమణ....మండల విద్యాశాఖాధికారి**



చర్ల, సూర్య(మేజర్ న్యూస్)-మండల స్థాయిలో నిర్వహించనున్న సిఎం కప్ గ్రామ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన దలచిన క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని చర్ల మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకటరమణ తెలిపారు. జనవరి 20వ తారీఖున ప్రారంభమయ్యే క్రీడా పోటీలలో చర్ల, కొయ్యూరు, సత్యనారాయణపురం, పెద్ద మిడిసిలేరు నాలుగు క్లస్టర్లలో నిర్వహించబడతాయని, ఆయా క్లస్టర్లలో వ్యాయామ ఉపాధ్యాయులను ఇన్చార్జిలుగా నియమించామని వారి ద్వారా నేరుగా లేదా ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చునని తెలియజేసారు. క్లస్టర్ల సమీపంలోని క్రీడా మైదానాలలో కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించబడతాయని, ఇన్చార్జిలుగా వ్యాయామ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, డి హేమ, అలవాల ఈశ్వర్, పి శ్రీనివాసరావు పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. పోటీల్లో భాగంగా ర్యాలీలు నిర్వహించబడతాయని తెలిపారు.ర్యాలీలలో సర్పంచులు, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి ఘన స్వాగతం

## పుష్పగుచ్ఛంతో స్వాగతించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డికి టి యు డబ్ల్యు జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు, పలువురు జర్నలిస్టులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఈనాడు వెంకటేశ్వర్లు, చెరుకూరి గోపాలరావు, రాఘవరావు, రామారావు, రాము, వేదగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల పురిటి గడ్డపై సిపిఐ శతాబ్ది సభ

## – వేలాదిగా తరలిరావాలని పిలుపు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని పెనుబల్లి మండల సిపిఐ పార్టీ పిలుపునిచ్చింది. భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మం లో నేడు భారీ బహిరంగ సభ జరుగనున్నదని సభను జయప్రదం చేయడానికి పార్టీ సభ్యులు, కార్యకర్తలు, వామపక్ష అభిమానులు వేలాదిగా తరలి వెళ్లాలని సీపీఐ పెనుబల్లి మండల సమితి పిలుపునిచ్చారు. భారత గడ్డ పై సీపీఐ ఆవిర్భవించి 100సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్మించిందని, భూ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు, విద్యార్థి,యువజన,మహిళా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని సిపిఐ మండల కార్యదర్శి కామినేని సుధాకర్ పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్రానికి మొట్ట మొదటి పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని దేశ ప్రజల పక్షాన అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి వ్యూహరచన చేసి పోరాటాలు నిర్మించిన పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు




సభ పోరాటాల గడ్డ ఖమ్మంలో నేడు జరగనుందని ఈ సభకు దేశ విదేశాల నేతలు హాజరవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. చారిత్రాత్మక సభకు వేలాదిగా తరలి వెళ్లి జయప్రదం చేయాలని కొమ్మినేని కోరారు.

# అవార్డు స్వీకరిస్తున్న గ్రహీత...

## -పురుషోత్తమరావు సింగరేణి మండలంలోని మాణిక్యారం గ్రామ వాసికి అరుదైన గౌరవం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 17మండలంలోని మాణిక్యారం గ్రామానికి చెందిన తుళ్లూరు పురుషోత్తమరావుకు అరుదైన గౌరవం దక్కింది. మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పూర్ణకుంభ పురస్కారాలతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతి గుంటూరులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు , జస్టిస్ మానవేందర్ రాయి చేతులమీదుగా పురుషోత్తమరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తమరావు మాట్లాడుతూ... ఈ అవార్డు నాకు తెలుగు సంస్కృతి తెలుగు గురించి మరియు మన తెలుగు రాష్ట్రాన్ని డెవలప్మెంట్ చేయడం కోసం తాను 30 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది న్నారు. ఈ మహాసభలకు 47 దేశాల నుండి ప్రతినిధులు హాజర య్యారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు నలుగురు గవర్నర్లు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్




అయినపాత్రుడు,కేంద్ర మంత్రి రమసాని చంద్రశేఖర్,మారిషస్ ప్రెసిడెంట్,కర్ణాటక, తమిళనాడు,ఆంధ్ర ,నుంచి ఎంతోమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారని పురుషోత్తమరావు తెలిపారు. కాగా మాణిక్యారం గ్రామానికి రెండు రాష్ట్రాల్లోనే గాక యావత్ భారతదేశంలోని కీర్తి ప్రతిష్టలు సాధించడం పట్ల మాణిక్యారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. పురుషోత్తమరావును అభినందించారు.

# నానునగర్ తండా అభివృద్ధికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ..

## -సర్పంచ్ విజయకుమారి లాలు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన గ్రామ ప్రతినిధులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి టకారేపల్లి జనవరి 17ఈమండల పరిధిలోని నానున గర్ తండా అభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. నానునాగర్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ విజయకుమారి లాలు నాయక్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలతో కలిసి శనివారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రామానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా సర్పంచ్లకు విజయకుమారి లాలు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సర్పంచ్‌లను ఘనంగా సన్మానించిన అజ్మీరా వీరన్న...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణిటకారేపల్లి జనవరి 17 జనవరిలో భోగి,సంక్రాంతి పండగల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక సర్పంచ్ మెదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్లు శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను. అజ్మీర వీరన్న శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన పథకాలను పేదలకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ సర్పంచ్ మేదిరిన వీరప్రతాప్,భాగ్యనగర్ తండ సర్పంచ్ బాణోత్ హిరాలాల్,చిన్నమడెంపల్లి సర్పంచ్ బానోత్ పద్మా రూప్ల నాయక్ ,పాత కమలాపురం సర్పంచ్ తేజవత్ బాబురావు , మాజీ ఉపసర్పంచ్ గౌస్,చంద్ర నాయక్, గంగరబోయిన మురళీ ,క్రికెట్ కెప్టెన్లు తెలకలపల్లి శ్రీను,గుగులోత్ రాంబాబు ,నాగి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల 24వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని

## మంత్రి తుమ్మలను ఆహ్వానించిన పిట్టల నాగేశ్వరరావు

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఈ నెల 25వ తారీఖున ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభ జరుగు చున్నందున... ఈ కార్యక్రమమునకు ముఖ్య విశిష్ట అతిథిగా విచ్చేయ వలసిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని మర్యాదపూర్వకముగా వారి క్యాంప్ ఆఫీస్ నందు కలిసి... ప్రేమపూర్వక ఆహ్వానం పలికిన... ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఉ రాష్ట్ర ఉపాధ్యక్షులు.. డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు

# సిపిఐ శతాబ్ది సభకు సర్వం సిద్ధం













## -కదులుతున్న అరుణ సైన్యం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు సర్వం సిద్ధమైంది. జనవరి 18న ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుంది. ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ బహిరంగ సభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలో ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో సభను నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం తగు ఏర్పాట్లు చేస్తుంది. 60 అడుగుల డిజిటల్ వేదికను తయారు చేసింది. సుదూర ప్రాంతం నుంచి కూడా వేదిక కనిపించే రీతిలో ఏర్పాట్లు చేశారు. కళాశాల మైదానంలో విద్యుత్ దీపాలు అమర్చారు. 40 వేల మంది కూర్చునేవిధంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ముందు భాగంలో జనసేవాదళ్ మహిళలు, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరం మొత్తం ఎర్ర తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రదర్శకులు ఇబ్బందులు పడకుండా దారి పొడవునా మంచినీటి సౌకర్యం కల్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఆహ్వాన సంఘ బాధ్యులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.




**మూడు ప్రదర్శనలు :**

సిపిఐ శతాబ్ది సభ సందర్భంగా ఖమ్మంలో మూడు వైపుల నుంచి ప్రదర్శనలు రానున్నాయి. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి బయలుదేరుతుంది. ఈ ప్రదర్శనలో ముందు భాగాన రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తల కవాతు ప్రారంభమవుతుంది. కవాతు వెనక కళాకారుల ప్రదర్శన ఆ తర్వాత బంజారా, కోయ నృత్యాలు, డప్పు దళాలు, వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుంది. దీనికి బాగం హేమంతరావు నేతృత్వం వహిస్తారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. వైరా రోడ్డు మీదుగా వచ్చే వాహనాల ద్వారా వచ్చిన ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు డి. రాజా, కూనంనేని సాంబశివరావు, ఎస్ కె సాబీర్ పాషా, జమ్ముల జితేందర్రెడ్డి నేతృత్వం వహిస్తారు. మరో ప్రదర్శన ఖమ్మం నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శనలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, పాలేరు నియోజక వర్గాలతో పాటు రైళ్ల ద్వారా వచ్చిన కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు ఏపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరులు నేతృత్వం వహిస్తారు.

**సభకు హాజరుకానున్న కేంద్ర నాయకత్వం :**

బహిరంగ సభకు కేంద్ర కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ, కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నారు. జాతీయ కార్యదర్శి డి. రాజా, అమర్ జిత్ కౌర్, బికె టాంగో, రామకృష్ణ పాండా, అనిరాజా, గిరిశర్మ, కె. ప్రకాష్బాబు, సందోష్కుమార్, సంజయ్కుమార్, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరుకానున్నారు.




**రెండు గంటలకు ప్రదర్శన :**

ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజాతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొనే అవకాశం ఉంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్ స్థలాలు, బారికేడ్లు తదితర భద్రతాపరమైన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై ఖమ్మం టౌన్ పరిధిలోని సప్తపధి ఫంక్షన్ హాల్లో, రూరల్ డివిజన్ పరిధిలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయు తంగా నిర్వర్తించాలంటూ సీపీ సూచించారు. మద్దులపల్లి హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, సభ వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్ ను నిర్వహించారు. సీఎం కాన్వాయ్ రూట్లో ట్రాఫిక్ సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.









# రైతు ముంగిట పశు వైద్య సేవలు

## -జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రూప్ కుమార్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతు ముంగిట పశు వైద్య సేవలు అందించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో పి.రూప్ కుమార్ తెలిపారు.మండలం లోని రాయగూడెం లో శనివారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ను నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా లో 248 గోపాలమిత్రల ద్వారా రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు.అందుకు గోపాలమిత్ర ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గోపాలమిత్ర ల వైద్య సేవలతో రైతులు పశు సంతతి ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గోపాల మిత్రులకు అందాల్సిన పెండింగ్ ప్రోత్సాహసాలను సోమవారం నాటికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు,గ్రామ సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ కె కిషోర్,చెరువు మాదారం వైద్యాధికారి డాక్టర్ సాహితి,గ్రామ పెద్దలు నంబూరి రామారావు,బైరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

## – జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం (సూర్య బ్యూరో): లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు లలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వే షన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులా పురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. కార్యక్రమంలో డి.ఆర్. ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎల క్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.





# రోజారాణినీ ఓదార్చిన స్నేహితులు...



తల్లాడ సూర్య (మేజర్ న్యూస్) తన చిన్ననాటి స్నేహి తురాలు రోజారాణి తండ్రి పశీతంగి రాఘవులు (93) ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన దశదిన కార్యక్రమాన్ని శనివారం నిర్వహి ంచారు.రాఘవులు మృతి విషయం తెలుసుకున్న రోజారాణి చిన్ననాటి స్నేహితులు,10వ తరగతి బ్యాచికి చెందిన స్నేహితులు కార్యక్రమానికి హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం స్నేహితురాలిని,తన సోదరుడు రమేష్ ను ఓదార్చారు.పుట్టిన వారు గిట్టక మానరని,చావనేది ఎవరికైనా తప్పదని జరిగిన సంఘటనపై మరిచి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో పగడాల.మధు,నగేష ్,అప్పమ్మ,లక్ష్మి, బిందు,తిరుమలరావు, త్రివేణి,గోవర్ధన్,కిషోర్ ,నరసిం హారావు,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మునగాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

## – గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ పూనాటి బాబు



వైరా సూర్య ఆర్సి :-- పేదలకుమారుమూల ప్రాంతాల వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందుల అందించి ఆరోగ్య సేవలు చేయడం అభినందనీయమని సర్పంచ్ పునాటి బాబు అన్నారు.శనివారం స్థానిక నియోజకవర్గ కేంద్రంలో గల కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్లవారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ పూనాటి బాబు ప్రారంభించారు. గ్రేస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కొమ్ము ప్రశాంత్ సిబ్బందితో కలిసి సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, హాస్పటల్ సూపర్వైజర్ అరుణ్ సందీప్,లోకల్ కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్ మహిళకు రిజర్వుడు

## -వార్డులరిజర్వేషన్ ఖరారు,-అత్యధికముగా ఆరు వార్డులు జనరల్ మహిళలకు కేటాయింపు




వైరా సూర్య ఆర్సి :-- వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యింది. అదేవిధంగా 20 వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి మున్సిపాలిటీలో అత్యధిక ముందుగా ఆరువార్డులు జనరల్ మహిళలకు రిజర్వు కావడం విశేషం. నాలుగు వార్డులుజనరల్ కు రెండు వార్లు బీసీ మహిళలకు. మరో రెండు వార్లు మరో రెండు వార్లు మరో రెండు వార్డులు ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. మూడు వార్లు ఎస్సీ జనరల్ కు రెండు వార్డులు బీసీ జనరల్ కు ఒక వార్డు ఎస్టి జనరల్ కు రిజర్వ్ అయ్యాయి. ఒకటవ వార్డు ఎస్సీ జనరల్. రెండవ వార్డుకు జనరల్ మహిళలకు. మూడో వార్డు జనరల్. నాలుగో వార్డు ఎస్సీ మహిళ. ఐదవ వార్డు జనరల్. ఆరవ వార్డు జనరల్ మహిళ. ఏడవ వార్డు ఎస్సీ జనరల్. ఎనిమిదవ వార్డు జనరల్. తొమ్మిదవ వార్డు బీసీ జనరల్. పదవవార్డు ఎస్సీ జనరల్. 11వ వార్డు జనరల్. 12 13 వార్డులు జనరల్ మహిళ. 14వ వార్డు ఎస్టి జనరల్. 15వ వార్డు జనరల్ మహిళ. 16వ వార్డు బీసీ జనరల్. 17 18 వ వార్డు లు బీసీ మహిళ. 19వ వార్డు జనరల్ మహిళ. 20వ వార్డు ఎస్సీ మహిళకు రిజర్వ్ అయ్యాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లోని ఆశవాహులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన హెచ్ఎం దయాకర్



వైరా సూర్య ఆర్సి :-- స్థానిక మండల పరిధి లోని పాలడుగు మం డల పరిషత్ పాఠశాల హెచ్ఎం కారుమంచి దయాకర్ వారి తండ్రి కారుమంచి ఆదాం 15 వ జ్ఞాపకార్థం మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం తో పాటు వారి సోదరులు సుమారు 75 మంది వృద్ధ,ఒంటరి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా చిన్నతనంలో మా తండ్రి మా కోసం ఎంతో కష్టపడి మమ్ములను ప్రయోజకులు చేశారని, మా కోసం ఎన్నో బాధలు భరించారని ఆయన చేసిన కష్టంతోనే మేము ప్రయోజకులమయ్యామని తెలిపారు.ఆయన చూపిన బాటలోనే మేము నడుస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ తండ్రులకు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు.అనంతరం ప్రతి ఒక్కరికి విందు ఏర్పాటు చేసి తండ్రి ప్రేమను చాటారు.ఈ కార్యక్రమంలో కుమారులు కారుమంచి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

## -గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలి

## -అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి సూచించారు. గ్రామంలో నిర్వహించిన షటిల్, వాలీబాల్ ,క్రికెట్ పోటీలలో విజేతలకు శనివారం బహు మతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారినిఎ ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు. క్రీడల వలన గ్రామీణ యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి...సమాజ సేవా వైపు పయనించాలని సూచించారు.క్రీడల నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు,వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు,కొత్తా వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి ,శంకర్రావు,పసుపులేటి నరసింహారావు,సుంకర నరసిం హారావు, సాయి,చింటూ, వాసంశెట్టి అజయ్, వేణు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులో మిషన్ డ్రైవర్ మృతి ప్రమాదమా? హత్యా?

**-అక్రమ రహదారులు, అర్ధరాత్రి లోడింగ్ లపై నిఘా పెట్టాలి**
**-మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి**
**-రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని తిర్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుక ర్యాంపుల్లో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న మిషన్ డ్రైవర్ మృతి పలు అనుమానాలకు తావిస్తోందని రేణుక అక్షర మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. అతను స్నానానికి వెళ్లి ప్రమాద వశాత్తు చనిపోయాడా? లేక ఎవరైనా చంపారా? అన్న అనుమానాలు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారాలతో వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇసుక ర్యాంపుల్లో జరుగుతున్న అక్రమ వ్యవహారాలే ఈ మరణానికి కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆమె ఆరోపించారు. ర్యాంపుల పేరుతో అక్రమ రహదారులు నిర్మించి,గోదావరి.. వాగులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. లారీల రాకపోకల కోసం నిబంధనలకు విరుద్ధంగా మట్టి, ఇసుకతో అడ్డగోలు రహదారులు చేపడుతున్నారని ఆరోపించారు. వే బిల్లులు లేకుండా హైదరాబాద్ తదితర పట్టణాలకు ఇసుక తరలింపు యథేచ్ఛగా సాగుతోందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా తుంగలో



తొక్కి కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత కూడా లోడింగ్ పనులు చేయిస్తున్నారన్నారు. నిద్రాహారాలు లేకుండా పని చేయించడం వల్లే ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల సహజ సంపదైన ఇసుకను బయటి వ్యక్తులు కొల్లగొడుతున్నారని ఆరోపించారు.స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సిన ర్యాంపులు శ్రమ దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చి మృతి చెందిన బాధితుడి కుటుంబానికి న్యాయం జరగాలంటే పారదర్శక విచారణ తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేశారు. అనుమానాస్పద మృతిగా కాకుండా అన్ని కోణాల్లో కేసు నమోదు చేయాలని కోరారు. రాంపుల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రతా ప్రమాణాలు లేవని పలువురు పేర్కొన్నారు. ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు ఏవీ కల్పించడం



లేదని బాధితులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరో ప్రాణం పోకముందే ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.కాంట్రాక్టర్లకు కొందరు అధికారుల అండదండలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖలతో సంయుక్త విచారణ జరపాలని డిమాండ్ చేసారు. బాధితుల కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పూనెం సరోజ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ర్యాంపు అనుమతులు రద్దు చేయాలని కోరారు. లేదంటే ప్రజా సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే మరిన్ని విషాదాలు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత ,దేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, బాడిశ పార్వతి ,సౌజన్య డాకూరి, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం కల్పించండి... ఇల్లందును మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

**- గతంలో రూ 150 కోట్ల నిధులు తెచ్చాము**
**- బీసీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా**
**- విలేకరుల సమావేశంలో మడత దంపతులు**

**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) -** తమ హయాంలో ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ 150 కోట్ల నిధులను తీసుకువచ్చామని, మళ్లీ ఈ ఎన్నికల్లో ప్రజలు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ లు అన్నారు. స్థానిక ఏక్తా హౌస్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో పోరాటం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆనాటి ప్రభుత్వంతో పోట్లాడి కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి పెట్టిన తర్వాత వచ్చిన పాలకులు సరైన పద్ధతిలో వాటిని ఉపయోగించుకోలేదని విమర్శి ంచారు. మంచినీటి ఎద్దడి ఉన్న ఆ రోజుల్లో ఒక



బృహత్తరమైన ప్రణాళి కను తయారుచేసి నీటి ఎద్దడి లేకు ండా చేశామన్నారు. వేసవి కాలంలో ఇల్లందులపాడు చెరువును పూడిక తీయించి నీటి సామర్థ్యాన్ని పెంచామని అన్నారు.ప్రతి వార్డులో పారిశుధ్యం పై దృష్టి పెట్టి ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకో ఉన్నామన్నారు. పట్టణంలోని 24 వార్డుల్లో ఉన్నటువంటి నా అభిమానులు తనవెంటే ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, వారి ఆలోచనలకు తగ్గట్టుగా నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

# కుంచెతో పోలీసుల సాహసాన్ని ఆవిష్కరిస్తున్న కానిస్టేబుల్

**- సీపీ సునీల్ దత్ కి పెన్సిల్ స్కెచ్ అందజేసిన దాసరి విక్రమ్.**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్** పోలీసు విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, కుంచె పడితే అద్భుతాలను సృష్టించే కళాకారుడు చింతకాని మండలం గాంధీనగర్ కాలనీకి చెందిన దాసరి విక్రమ్. ప్రస్తుతం పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విక్రమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్



దత్ ఐపీఎస్ (Sunil Dutt IPS) పట్ల ఉన్న గౌరవంతో ఆయన చిత్రాన్ని పెన్సిల్స్కెచ్గా మలిచారు. ఈ రోజు కమిషనరేట్లో సీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆ చిత్రపటాన్ని వారికి బహుకరించారు.

**అనేక బెటాలియన్లలో కళా సంతకం:**

కేవలం ఒక చిత్రపటానికే పరిమితం కాకుండా, విక్రమ్ తన కళా ప్రతిభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక పోలీస్బెటాలియన్లలో చాటుకున్నారు. వివిధ బెటాలియన్ల గోడలపై మరియు కార్యాలయాల్లో పోలీసుల త్యాగాలు, సాహసాలు మరియు సామాజిక అంశాల గురించి ఆయన వేసిన పెయింటింగ్స్ అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయి. వృత్తి పట్ల నిబద్ధతతో పాటు, కళా రంగంలో ఆయన చూపిస్తున్న చొరవను పలువురు కమాండెంట్స్ మరియు ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రశంసించారు.తన శాఖలోని సిబ్బందిలో ఇంతటి గొప్ప కళాకారుడు ఉండటంపై సీపీ సునీల్ దత్ హర్షం వ్యక్తం చేశారు. విక్రమ్ గీసిన పెన్సిల్ స్కెచ్ను చూసి అభినందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడా తన కళ ద్వారా పోలీసు శాఖకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**
**-ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** మద్దులపల్లి నర్సింగ్ కళాశాల వద్ద హెలిపాడ్,పైలాన్,గ్రీన్ మాట్ అలంకరణ పనులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మూరు దయాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాయల నాగేశ్వరరావు,తుమ్మూరు దయాకరరెడ్డి లతో కలిసి మాట్లాడుతూ నేడు ఉదయం 11.00 గంటలకు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి,బహిరంగ సభను జయప్రదం చేయుటకు శాసనమండలి మాజి సభ్యులు,శాసనసభ మాజి సభ్యులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ అధ్యక్షులు,ప్రస్తుత , మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాస్వామికవాదులు, బ్లాక్ మండల, పట్టణ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, జిల్లా అన్ని నియోజకవర్గాల కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్ మూడుముంతల గంగరాజు యాదవ్,కిలారి అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్లో ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతులకు బహుమతి ప్రధానం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** 25వ డివిజన్ రిక్క బజార్ సెంటర్ అమ్మ భవాని గుడి దగ్గర స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోట్లలో



గెలుపొందిన విజేతులకు బహుమతి ప్రధానం చేశారు . మొదటి బహుమతి వెండి దీపపు కుండీలు , రెండవ బహుమతి గ్రైండర్ , మూడవ బహుమతి మిక్సీ మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ఆడపడుచులకు ప్రతి ఒక్కరికి సుమారుగా 500 మందికి పట్టు చీరలు అందజేశారు . ఈ కార్యక్రమాన్ని సహకరించి విజయవంతం చేసిన డివిజన్ ప్రజలకు , నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు .

# కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యం

- కమ్యూనిజం అజరామరం,- పోరాట పంథా మార్పు అనివార్యం
- యువత ఓ చట్రంలో బిగుసుకు పోవటం సరైంది కాదు
- కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే..!
- ప్రజల్లో చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి
- శతాబ్ది ఉత్సవాలు ఓ చారిత్రక ఘట్టం
- సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య
-సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరపటం చరిత్రాత్మక ఘట్టం
- టీడబ్ల్యుజేఎఫ్ 'మీట్ ద ప్రెస్'లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...

కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిజం అజరామరమని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం వేదికగా జరుపుకోవడం చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. యువత ఓ చట్రంలో బిగుసుకు పోవడం సరైంది కాదని తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశంపై పోరాడుతానని కూనంనేని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సాంబశివరావు సమాధానమిచ్చారు.

**జర్నలిస్టులు పంజరంలో చిలుకలు**

జర్నలిస్టులు పంజరంలో చిలికల లాంటి వారని కూనంనేని అభివర్ణించారు. వార్తలు రాసే విషయంలో జర్నలిస్టులు అనేక ఒత్తిడులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. జర్నలిస్టుల్లో అనేక మంది దుర్భర జీవితాలు అనుభవిస్తున్న దృష్ట్యా వారిని ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తీసుకువెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు సంబంధించిన జీవో నెంబర్ 252 సవరింపు అంశాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మిక కర్షకులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు.

**సంపదను దోచుకునేవారు దేశభక్తులు**

అటవీ సంపదను, ప్రజల శ్రమను దోచుకునేవారు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు చేసేవారిని అణచివేసేవారు చట్టసభల్లో ఉన్నారని అంతిమంగా నేర ప్రవృత్తి కలిగినవారు, దోపిడీ చేసేవారు, డబ్బులు సంపాదించుకునేవారు దేశభక్తులుగా సమాజంలో స్థానం సంపాదించుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాళోజీ చెప్పినట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక లాగా.. ఒక్క కమ్యూనిస్టు లక్షల కోట్ల మెదళ్లకు మేధ అన్నారు. కమ్యూనిస్టుల విధానాలు, సిద్ధాంతాలు, త్యాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

**కమ్యూనిస్టుల ఐక్యతే అభిమతం**

ఎన్నికల్లో పొత్తులు, ఎత్తులు ఎలా ఉన్నా.. బూర్జువా పార్టీలతో స్నేహం చేయాల్సి వచ్చినా అవి ఎలక్షన్ల వరకు మాత్రమేనని, కమ్యూనిస్టుల ఐక్యతే తమ అభిమతమని కూనంనేని స్పష్టం చేశారు. మనుషులున్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని చెప్పారు. అనేక దేశాల్లో ఎర్రజెండాలు ఏకమై రాజ్యాధికారాన్ని సొంతం చేసుకున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యత ప్రజల కోరిక అన్నారు. దేశానికి, సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. బూర్జువా పార్టీలతో సందర్భోచితంగా కలవడం అనివార్యమని పేర్కొన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఆయా పార్టీలతో కలిసి పనిచేయడం జరుగుతుందని, పొత్తు పెట్టుకున్నా ఆశించిన స్థానాలు దక్కకపోవడంతో నిరాశ తప్పడం లేదన్నారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ ఎన్నికల్లో పోటీ చేసినా నెగ్గకు రాలేని స్థితి ఉందన్నారు. ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉన్నా అప్రజాస్వామిక పోకడలను ఎప్పటికప్పుడూ ఎత్తిచూపుతూనే ఉన్నామన్నారు. తెలంగాణ వచ్చాక కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు.




**సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు: బాగం హేమంతరావు**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో భారీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. భారీ బహిరంగ సభతో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. సభకు రెండు రాష్ట్రాల కామ్రేడ్స్ తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని, ముగింపు వేడుకలు మాత్రం ఖమ్మంలో జరుపుతున్నామని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలు ప్రజలకు వివరించి ముందుకు సాగనున్నామన్నారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి సౌహార్ధ సందేశం ఇస్తారని వెల్లడించారు.

**వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది: దండి సురేశ్**

శతాబ్ది ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకుని ముందుకుసాగుతామని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. ఉద్యమాలకు ఊపిర్లూదిన ఖమ్మంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపీ, టీబీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, నూకల రామచంద్రమూర్తి, స్టేట్, జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ నాయకులు నాగేందర్ రెడ్డి, మధుశ్రీ , జానీపాషా, భారతి , ఫయాజ్ , భూక్యా గణేశ్ , అర్షద్ , యూసుఫ్ , జాకీర్ , వడ్డె గణేశ్ , వడ్డే పృథ్వి, కొత్త యాకేశ్ , మహేశ్ , సతీష్ , రమేశ్ , పత్తి శ్రీను , వినయ్ , ధనాల రవి , హరీష్ , సీవీఆర్ రవి , గోపి , బ్రహ్మం, షకీల్ , మురళీరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఐక్యతను చూసి ఓర్వలేకనే మాపై కేసులు..

**-కల్తీ రాంప్రసాద్, పూనమ్ శివరాజ్**

**-మాకు మాకు గొడవలు పెట్టి కేసులు పెట్టిస్తూన్న.. సర్పంచ్**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 17ఉ సింగరేణి మండలంలోని పోలంపల్లి పంచాయతీలోని ఆదివాసి గ్రూపులో సర్పంచ్ నాకు మాకు గొడవలు పెట్టి కేసులు పెట్టిస్తునారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై ప్రజలు చూపిస్తున్న అభిమానం ప్రజాదరణ ఓర్వలేకనే తమపై,తమ మద్దతుదారులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని పూనెం శివరాం ఆరోపించారు.శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల తుడుం దెబ్బ విగ్రహం వద్ద తమ మద్దతు దారులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డిసెంబర్ 17వ తారీకు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తన భార్య హిమబిందు పోటీ చేసిందన్నారు.సమీప అభ్యర్థిపై కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. అప్పటినుంచి తమపై,తమ మద్దతుదారులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. తమ కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ ఉద్దేశపూర్వకంగానే కేసులు పెట్టిస్తున్నారు అన్నారు. గ్రామంలో ఎక్కడ గొడవలు జరిగినా తామే చేయించామనే రీతిలో తమపై కేసులు నమోదు చేయిస్తున్నారని ,తాము పిటిషన్ పెట్టినప్పటికీ తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న కోయ గుంపు ప్రాంతంలో అలజడులు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేయడం తగదని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తుడుం దెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్ మాట్లాడుతూ... ఆదివాసి అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం తగదని,అధికారులు గ్రామంలో జరిగిన తగాదాల్లో ప్రతి ఒక్కరి కాల్



డేటాను పరిశీలించాలని అన్నారు.అన్యం పుణ్యం తెలియని తమ కులస్తులపై కేసులు బనాయించారనే విషయం తెలియడంతో కూలికి వెళ్లిన మహిళలు పెద్ద ఎత్తున స్థానిక పోలీస్ స్టేషన్కు మద్దతుగా చేరుకోవడం వారి నిజాయితీకి నిదర్శనమన్నారు.లంబాడా తుడుం దెబ్బ వర్గాలు మిత్రులుగా కలిసిపోయి ఉన్న ప్రాంతంలో అలజడి సృష్టించి వారిని భయానక వాతావరణం కల్పించారని అన్నారు.ఈ గొడవలను ఇక్కడితో సామరస్యంగా పరిష్కరించి, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.శాంతిని నెలకొల్పాలని పోలీసు వారిని కోరమయింది.లేనిపక్షంలో ఆందోళన కు సిద్ధమని ఆదివాసీ తురుము దెబ్బ నాయకులు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ గోవిందప్ప సమావేశానికి హాజరయ్యారు ఆ తర్వాత పోలీస్ స్టేషన్ కి వెళ్లి దరఖాస్తు జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్,జిల్లా ఆదివాసి సంఘం కార్యదర్శి పూనేం శివరాం,ఆదివాసి జేఏసీ చైర్మన్ పెండెకట్ల యాకయ్య దొర,సింగరేణి తుడుం దెబ్బ అధ్యక్షుడు,తాటి రామారావు,ఏఎస్ పి జిల్లా జనరల్ సెక్రెటరీవట్టం నాగేశ్వరరావు,జిల్లా నాయకులు,ఈసాల రాంబాబు,ఎట్టి సత్యనారాయణ,జబ్బశివరాం,కోరస సంజీవ్ ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గంగపుత్ర సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు ఆర్థికంగా రాణించేందుకు, చేపల వృత్తిలో లాభాలు అర్జించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని, ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గంగపుత్ర సంఘ అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ జిల్లా గంగపుత్ర సంఘ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా కోరారు. దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందించినారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా నున్న గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలిపారు సంఘ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర ప్రధాన కార్యదర్శి దోలీ శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రగిరి వేణు కార్యదర్శి దేశబోయిన సురేష్, నాయకులు పాకాల ఉపేందర్ దేశబోయిన నాగేశ్వరరావు, నరుగుల బలరాంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్లో ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతులకు బహుమతు లు ప్రధానం





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

25వ డివిజన్ రిక్క బజార్ సెంటర్ అమ్మ భవాని గుడి దగ్గర స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోట్లలో గెలుపొందిన విజేతులకు బహుమతు లు ప్రధానం చేశారు . మొదటి బహుమతి వెండి దీపపు కుండీలు , రెండవ బహుమతి గ్రైండర్ , మూడవ బహుమతి మిక్సీ మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ఆడపడుచులకు ప్రతి ఒక్కరికి పట్టు చీరలు అందజేశారు . ఈ కార్యక్రమాన్ని సహకరించి విజయ వంతం చేసిన డివిజన్ ప్రజలకు , నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు .

## అచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించిన BRS నాయకులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, కొండపల్లి మండల దీ=హా పార్టీ అధ్యక్షులు వున్నాం బ్రమ్మయ్య మాతృమూర్తి అచ్చమ్మ ఈమధ్య కాలంలో పరమపదించారు. ఈ సందర్భంగా ఈ రోజు వారి స్వగ్రామానికి చేరుకుని అచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా మాజీ ఐజజదీ చెర్మన్ కూరాకుల నాగభూషణం , ఖమ్మం నగర దీ=హా పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కోడి వీరబాబు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అచ్చమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.

# మున్నేరు జల దోపిడి ఆపాలి

**- 98 జిఓను వెంటనే రద్దు చేయాలి**
**- నేడు గార్ల బంద్‌కు పిలుపు**
**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మున్నేరు జల దోపిడీని అరికట్టాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత కీలకమైన మున్నేరు పరీవాహక ప్రాంత రైతాంగ ప్రయోజనాలను పక్కన బెట్టి, 5వ షెడ్యూల్ ప్రాంతాల హక్కులు, ఫెసా చట్టం ఉల్లంఘిస్తూ 10 టీఎంసీల మున్నేరు జలాలను మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ ద్వారా రెండు పంటలు పుష్కలంగా పండుతూ నాగార్జున సాగర్ ఆయ కట్టు గా వున్న పాలేరు చెరువుకు తరలించడం అన్యాయం, అక్రమమని అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం నుండి ప్రవహిస్తున్న మున్నేరుపై దుబ్బగూడెం - మద్దివంచ గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ నుండి మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ కాలువ) ప్రారంభించబడి గార్ల మండలంలోని బ్బుద్ధారం సమీపంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాల్వకు అనుసంధానం చేయ్యడం ద్వారా పాలేరు చెరువుకు 10 టీఎంసీల నీటిని తరలించనున్నారని తెలిపారు. ఇందుకు గాను 2025, మే 17,న మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణానికి 162.54 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 98ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ జీఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్నేరు-పాలేరు లింకు కెనాల్ నిర్మాణం కోసం గార్ల మండలంలో 9.5 కిలోమీటర్ల పొడవున భారీ కాలువ తవనున్నారని, దీని కింద చిన్న సన్న కారు పేద, గిరిజన రైతులు 350 ఎకరాల వ్యవసాయ సాగు భూములను కోల్పోనున్నారని పేర్కొన్నారు. ఒక చుక్క నీరు కూడా మున్నేరు పరివాహక ప్రాంత రైతాంగానికి ఇవ్వడం లేదన్నార్న. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం నియోజిక వర్గాలలో 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు తాగునీరు అందించాల్సిన మున్నేరు ప్రాజెక్ట్‌ను 60 సంవత్సరాలుగా ప్రభుత్వాలు చారిత్రక నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 131.67 కోట్ల రూపాయల నిధులు వ్నంజూరు చేస్తూ తేది 24.06.2009న జీవో నెంబర్ 1076 ను విడుదల చేసిందని, ఇంతవరకూ మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాన్ని సీతారామ ప్రాజెక్ట్ ఆయకట్టులో కలుపుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ, స్వార్ధ పూరిత రాజకీయ ప్రయోజనాలకు సీత రామ ప్రాజెక్ట్ బలిపశు వుగా మారి మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతానికి సీతారామ జలాలు రాకుండా పోయాయనీ అన్నారు. సీత రామ ప్రాజెక్ట్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాల్సి వుండగా అదే తప్పిదాన్ని యథాతథంగా కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి, తెలితక్కువ తనానిన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో నిర్మించనున్న మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మ?మం జిల్లా పాలేరులో వర్చువల్‌గా చేయనున్న శంకుస్థాపన నిలిపివేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మున్నేరు ప్రాజెక్టు, మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ తదితర నీటి ప్రాజెక్ట్ ల విషయంలో ఆయా ప్రాంతాల నీటి అవసరాలను, చారిత్రక, భౌతిక, వాస్తవిక అంశాలను వెల్లడించకుండా ఖమ్మం జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వచ్చే గార్ల మండల ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, నిర్మాణం చేపట్టడం రాజ్యాంగ విరుద్ధవ్నన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టం ప్రకారం గ్రామసభల ముందస్తు అనుమతి తప్పనిసరి అని, దీనిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దీనికి నిరసనగా ఆదివారం గార్ల బంద్‌కు పి లుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మున్నేరు జలసాధన సమితి కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్న?యలు కందునూరి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ ఏడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు జడ సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి సత్యం, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, బిఆర్ఎస్ గార్ల మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, బిజెపి గార్ల మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ, టీజేఎస్ ఖమ్మం జిల్లా నాయకులు మాదా శ్రీనివాసరావు, బట్టు రాజేందర్, గడ్డం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అతిపెద్ద సంఘం పి ఆర్ టి యు

**-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో పీఆర్టీయూ సంఘం అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా, గత 50 సంవత్సరాల నుండి ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించటం తో పాటు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయటంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు అయిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంఘం రాష్ట్ర శాఖ ముద్రించిన డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ , టి.ఎస్ పి.ఆర్.టి.యు సంఘం ప్రభుత్వానికి ,ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి అనేక సమస్యలను పరిష్కరించిందని తెలిపారు.భవిష్యత్తులో కూడా అలాగే పనిచేసే ప్రభుత్వ విద్యను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా టి.ఎస్ పి. ఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు,మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో వున్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు పి. రాములు, టి.వెంకన్న, రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు ఎన్. వెంకన్న, మురళీధర్ రెడ్డి, నిర్మల జ్యోతి, మాలిక,సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, ఇబ్రహీం, మున్నా, సంతోష్, ధర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం

-ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
-ఎమ్మెల్యే కోరం కనకయ్య





ఇల్లందు ఆర్సి, సూర్య(మేజర్న్యూస్) -ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం నాలుగు ఐదు వార్డుల్లో ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఇల్లందు మున్సిపాలిటీలో 357 మందికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తున్నామని అన్నారు. ఇల్లందు నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ తీసుకువచ్చామనీ,పదేళ్ల నుండి లేని రేషన్ కార్డులను ఇచ్చామని, రేషన్ కార్డు తో పాటు ఉచితంగా సన్నబియ్యం,ఉచిత విద్యుత్ ఇచ్చామని అన్నారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు రంగుల రోడ్లు కాదు అభివృద్ధి అంటే ఒక పేద వాడి జీవన ప్రమాణాన్ని అభివృద్ధిలో తీసుకురావడమే అభివృద్ధి అంటారని విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలనీ సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానేఅని అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తేగా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే కోరం కనకయ్య అడుగులు వేశారు. ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల సమరం ఆసన్నమవుతున్న తరుణంలో 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కొద్ది రోజుల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థి టికెట్ కేటాయించిన వారిని అఖండ మెజార్టీతో ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరం కనకయ్య కోరారు.

## శ్రీనివాసగిరి పైకి పోటెత్తిన భక్తులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల శ్రీనివాసగిరి గుట్టపైకి శనివారం భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పర్వదినం ముగియటంతో పాటు సోమవారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు పిల్లలతో సహా 1600 మెట్లు ఎక్కి గోవింద నామం జపిస్తూ గుట్టవైపు చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వయంభుగా వెలసిన వెంకటేశ్వర స్వామిని నమ్ముకుంటే అంతా మంచి జరుగుతుందనే విశ్వాసంతో మెట్ల మార్గంలోని పాదాల మండపం నుంచి శ్రీనివాసగిరి ప్రధాన ఆలయం వరకు పలువురు భక్తులు మెట్లకు బొట్లు పెడుతూ తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ కుమార్ శర్మ, అర్చకులు ఆరుట్ల ఫణిరాజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్యాహించడం జరిగింది. ఈ పూజల్లో భక్త సమాజ మండలి అధ్యక్ష్య, కార్యదర్శులు ఊకే భద్రయ్య, తాటికొండ శ్రీలత, సేవా ట్రస్టు కార్యదర్శి లక్ష్మణాచార్యులు, సహాయక కార్యదర్శి ఏటుకూరి నరేశ్, సేవాదళ్ అద్యక్ష్య, కార్యదర్శులు కొండ్రు శివ, పరిశిక కిరణ్, మహిళా సంఘం అధ్యక్ష్య, కార్యదర్శులు నిడమనేని అనూష, రేనాటి స్రవంతి మరియు భక్త సమాజ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన "రంగా"



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ క్రమంలో దేశంలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకీ విస్తరించడమే కాకుండా బలోపేతం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొంటున్నాయని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొంది అత్యధిక మున్సిపాలిటీని కైవసం చేసుకునే అవకాశం ఉంటుందని తన అభిప్రాయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిజెపి పార్టీ పరిస్థితిని వివరించారు.

## కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్
- వర్క్ షాప్ డీజిఎంకు వినతిపత్రం అందజేత



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఎండి రజాక్ కోరారు. శనివారం ఈ మేరకు నాయకులు కలిసి వర్క్ షాప్ డిజిఎంకు మెమరాండం ఇవ్వడం జరిగింది. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా అధ్యక్షతన ఉద్యోగులందరి సమక్షాన వర్క్ షాప్ సమస్యలపై డీ.జీ.ఎం. జె. క్రిస్టఫర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా వర్క్ షాప్ లో టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అయినందున ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ లను త్వరగా భర్తీ చేయాలని,వర్క్ షాప్ నందు పంపు సెక్షన్,ఫ్యాబ్రికేషన్ సెక్షన్ నందు ప్లేడే లు పెంచే విధంగా చూడాలని సూచించారు. అంతేగాక వర్క్ షాప్ నందు ఉద్యోగుల కు సంబంధిం చిన ప్రమోషన్, ఇంక్రిమెంట్స్, స్టోర్స్ సంబంధించిన వర్క్ చేయడానికి ఇద్దరు క్లర్క్ లను భర్తీ చేయాలని కోరారు.వర్క్ షాప్ నందు టి, టిఫిన్, ఉద్యోగులకు సంబంధించిన క్యాంటీన్ హాల్ను త్వరగ కట్టే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వర్క్ షాప్ నుండి ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రతి సంవత్స రం ఇచ్చే విధంగా పై అధికారులతో మాట్లాడి వర్క్ షాప్ ఉద్యోగికి ఇచ్చే విధంగా చూడాలన్నారు.వర్క్ షాప్ లో టెండల్, మ్యాన్ పవర్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలి,వర్క్ షాప్ ఉద్యోగులకు సీఎం పీఎఫ్ లెక్కల స్లిప్స్ త్వరగా ఇచ్చే విధంగ చూడాలని తెలిపారు.వర్క్ షాప్ బ్యాక్ షిఫ్టో చేసే టెక్నీషియన్, జనరల్ అసిస్టెంట్లకు వామ్ కోట్లు, రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలని , వర్క్ షాప్ నందు ఎం.వి డ్రైవర్లకు ప్రతి సంవత్సరం ఇచ్చే వామ్ కోట్లు చలికాలం అయిపోవడానికి వస్తున్న ఇంతవరకు ఇవ్వడం లేదని త్వరగా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.వర్క్ షాప్ నందు ప్రతి సారి ఇచ్చే యూనిఫామ్ ను పెద్ద పన్నా క్లాత్ ఇప్పించే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వర్క్ షాప్ డి.జి.ఎం, కు ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా మెమరాడం ఇవ్వడం జరిగింది. దీంతో ఆయన సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డి యాకువుద్దీన్, బాబు దిన్, బుజ్జ వెంకటస్వామి, గుగులోత్ నరేష్, కే సత్యనారాయణ, టిఆర్ఎస్ రాజు,జడల చంద్రశేఖర్, యేసు రత్నం, వెంకటేశ్వరరావు, ప్రవీణ్,సార సమ్మయ్య, అజ్మీర్ కిషన్, ముజాహిద్ ఖాన్, వై ఈశ్వరరావు, మహమ్మద్ గౌస్, సామ్యూల్ సుధాకర్, శ్రీహరి, శివ జాన్సన్, కాజా పాషా, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్, జీవీఎల్ శ్రీనివాస్, పరశు రాములు, కస్తూరి రమేష్, సలిగంటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని మర్కోడు ఆశ్రమ బాలుర, అనంతోగు బాలికల పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్ ) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ-- క్యాలెండర్ ను టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ,విద్యారంగ అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే టిపిటిఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు దైనందిన విధులలో ఉపయోగపడే ముఖ్య సమాచారం, విద్యా సంబంధిత అంశాలు అవసరమైన తేదీలతో ఈ డైరీ క్యాలెండర్ ను రూపొందించామని తెలిపారు. ఇది ప్రతి ఉపాధ్యాయుడికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగ అభివృద్ధి కోసం టిపిటిఎఫ్ నిరంతరం పోరాటంకొన సాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు భోజ్య, ఈసం ముత్తయ్య, కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య, బాలకృష్ణ,రవికుమార్,ముని, సోమేశ్వరరావు,లక్ష్మణ్, వీరభద్రం, శ్రీను, చిన్న, లాలయ్య,లక్ష్మీనారాయణ, మమతా రాణి,భద్రమ్మ, లీలావతి,పద్మాబాయి, సమ్మక్క, రాంబాయి, లక్ష్మి, రాంబాబు,అనుజ్ఞ జ్యోతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుడిమెట్ల ఈరమ్మ పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నివాళి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-మండలంలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన గుడిమెట్ల వీరభద్రం సతీమణి ఈరమ్మ అనారోగ్యంతొ మృతి చెందారు. ఆమె మరణించిన సమాచారం తెలిసిన వైరా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారుపాడు వెళ్లి ఈరమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈరమ్మ మరణానికి సంతాపం తెలుపుతూ..వీరభద్రం అతని కుమారున్ని ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు.

## మేడారం జాతర వేళ మార్కోడు గుట్ట రహదారి పనులపై బిఆర్ఎస్ సీనియర్ నాయకుల విమర్శలు



కరకగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- మేడారం మహా జాతరను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న మార్కోడు గుట్ట రహదారి మరమ్మతులపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూణెం బుచ్చయ్య, ముద్దం సాంబయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతులు పేరుతో నాణ్యతలేని పనులు జరుగుతున్నాయని, కేవలం దుబ్బ మట్టితోనే రహదారిని సరిచేస్తున్నారని వారు ఆరోపించారు. కనీసం గ్రావెల్తో అయినా పనులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మేడారం మహా జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణం చేయాల్సి ఉంటుందని, అలాంటి కీలక రహదారిపై తాత్కాలిక, అప్రామాణిక పనులు చేయడం ప్రజల భద్రతపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంగా వారు అభివర్ణించారు. వర్షాలు కురిస్తే దుబ్బ మట్టి కొట్టుకుపోయే అవకాశం ఉండటంతో రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉందని హెచ్చరించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, వారి ఉనికి ఈ సమస్య పరిష్కారంలో కనిపించడం లేదని బీర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. మేడారం వంటి రాష్ట్ర స్థాయి జాతరకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మార్కోడు గుట్ట రహదారి మరమ్మతులు స్థానిక ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడే విధంగా, నాణ్యమైన గ్రావెల్తో పటిష్టంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే, ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రేపు భారీ ప్రదర్శన

- భూక్యా రమేష్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి.
- లేబర్ కోడ్స్ సవరణ బిల్లులు రద్దుకై పోరాటాలను ఉధృతం చేస్తాం.




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,విబి రాంజీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ చట్ట బిల్లుల రద్దుకై ఈనెల 19న జిల్లా కేంద్రంలో కొత్తగూడెం పట్టణంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు తలపెట్టిన భారీ ప్రదర్శన, సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ తెలిపారు. ఈ సభలో కార్మికులు కర్షకులు అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వివిధ పనిప్రాంతాల్లో గ్రూప్ మీటింగ్స్ లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా ప్రజల హక్కుల్ని కాలరాస్తున్నదన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే కార్పొరేట్ సంస్థలకు రూ 16 లక్షల కోట్లు రాయితీ ఇచ్చిందన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసి కార్మికులకు పై మోయలని భారాన్ని మోపుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన బిల్లు విపిజి రామ్ చట్టం భీమా రంగంలోనికి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతినిస్తూ ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేసే అనుచట్టాన్ని సైతం వదలకుండా కార్పొరేట్ శక్తుల చేతుల్లో భారతదేశాన్ని తాకట్టు పెడుతున్నారని భూక్య రమేష్ విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి అతి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లు.. వేతనాల కోడ్ 2019 , పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ,వృత్తిరక్షణ కోడ్.. వంటివి రద్దు చేయకపోతే సమైక్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేస్తూ జి రామ్ జి బిల్లును తీసుకొచ్చి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కుతుందన్నారు . విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలో లేకుండా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉండే విధంగా రాష్ట్రాలపై పెత్తనం చేసే జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2025 విద్యుత్ సవరణ చట్టం అమలు చేసే విధంగా రాష్ట్ర పరిధిలో లేకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే విధంగా ఈ చట్టాన్ని రూపొందించి, విద్యుత్ ఉత్పత్తినంత ఇతర దేశాలకు వాడే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చి రాష్ట్రాల పై భారాలను మోపుతుందని ఆయన విమర్శించారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం జనవరి 19న జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 19న ఓల్డ్ బస్ డిపో నుండి బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం బస్ స్టాండ్ వద్ద సభ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన గ్రూప్ మీటింగ్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, విజయగిరి శ్రీనివాస్, దుర్గమ్మ, కూరపాటి శైలజ, నందిపాటి రమేష్, పాషా ,జలాల్, కలావతి, రత్నకుమారి, నరేందర్, నిహారిక, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్ "కొప్పుల"



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్డ్ మెయిన్స్ ను శనివారం న డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించారు. వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు.అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే ఓబీ డంపులలో, హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎం గారితో ప్రాజెక్ట్ ఆఫీసర్ వికే కోల్ మైన్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళి ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో మైనారిటీలకు అవకాశాలు కల్పించాలి

**– జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మైనారిటీలకు అధిక సంఖ్యలో ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ కోరారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ 60 డివిజన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరారు. అందరూ మైనార్టీ నాయకులు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం పనిచేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇబ్రహీం, నియోజకవర్గ ప్రెసిడెంట్ గౌస్ మొయినుద్దీన్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండిఖాజా బక్ష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దావూద్,ఉపాధ్యక్షులు అక్బర్ భాయ్, ప్రధాన కార్యదర్శి ఖమర్, పాల్వంచ మైనార్టీ మండల అధ్యక్షుడు కాజామియా, సీనియర్ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు అప్సర్ ఖాన్, రహమాన్ ఖలీల్, చుంచుపల్లి వార్డు మెంబర్ ఆఫ్రిన్, 13వ డివిజన్ షబానా, మైనార్టీ యువజన నాయకులు నయీమ్, అల్లాబక్ష, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సంపత్, విల్సన్, కన్ను, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో నేడు జరిగే శత దినోత్సవ వేడుకలకు భారీగా తరలిరావాలి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–హాలో ...చలో ఖమ్మం ఈనెల 18న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 సంవత్సరాల శత దినోత్సవ భారీ బహిరంగ సభకు కొత్తగూడెం నుండి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకుసంసిద్ధమవుతున్నారు. ఈ శత దినోత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం నుండి పెద్ద ఎత్తున వయసును, అనారోగ్యాన్ని, సైతం లెక్కచేయకుండా నాయకులు కార్యకర్తలు అందరు రావడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ శత దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పలు సీనియర్ కార్యకర్తలను పలకరించి సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పెనుబల్లి సీనియర్ భూలక్ష్మి ని, పాత కొత్తగూడెం రామలక్ష్మిని, పెనుబల్లి సర్పంచ్ సుజాత ని, సన్యాస్ బస్తి నుండి రిటైర్డ్ ఎంప్లాయ్ సమ్మయ్యని వారి సతీమణి ని, శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాళ్లు కరిష రత్నకుమారి, ఎస్ విజయలక్ష్మి, మేదిని లక్ష్మి, భాగ్య లక్ష్మి, మందాకిని, మంగ,నాగమణి, ప్రభావతి పాల్గొన్నారు.

# ఐటీసీ,ప్రధమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**–యువత జాబ్ మేళాలో పాల్గొనాలని కోరిన ఎంపీడీఓ అజయ్**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– ఐటీసీ,ప్రథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 సోమవారం జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురేటి అజయ్ తెలిపారు.జాబ్ మేళాలో మండల పరిధిలోని గ్రామాల్లో 18 నుండి 35 ఏళ్ల లోపు వయసు ఉన్న 8,9,10 ఇంటర్ ఐటిఐ డిగ్రీ డిప్లమా చదువుకున్న యువతి యువకులకు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.ఈ జాబ్ మేళాలో యువతకు హోటల్మే నేజ్మెంట్, ఎలక్ట్రిషన్, సోలార్, బ్యూటిషన్, నర్సింగ్, మెకానికల్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పలు రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఆసక్తి,అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు జనవరి 20 వ తేదిన ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే జాబ్ మేళాకు తమ జిరాక్స్ సర్టిఫికెట్ తో హాజరై ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని, సందేహాలు సమాచారం కొరకు ఐటిసి,ప్రథమ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రాం ఫోన్ నెంబర్ 9177641543 ను సంప్రదించాలని ఎంపీడీఓ పురేటి అజయ్ తెలిపారు

